

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు 8


## ధర్మాసుపత్రికి రోగుల తాకిడి....!

- మెరుగైన వైద్య సదుపాయాలు లేక వెనుదిరుగు
- నిరుపయోగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్
- వైద్య విధాన పరిషత్ క్యాడర్ స్ట్రెంత్ నియమించదా...?






మర్రిగూడ ,మేజర్ న్యూస్: మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ధర్మాస్పత్రికి రోగుల తాకిడి ఎక్కువైంది. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను రాష్ట్ర వైద్య విధాన పరిషత్ 50 పడకలుగా అప్గ్రేడ్ చేసి ఐదు నెలలు గడుస్తున్నా కానీ మెరుగైన వైద్య సేవలు లేక ప్రాథమిక వైద్యానికే పరిమితమైంది. ప్రతిరోజు అవుట్ పేషెంట్ విభాగానికి 300 నుంచి 400 మంది రోగులు వస్తున్నారు. స్పెషల్ సేవలకు సంబంధించి డెర్మటా లజిస్ట్, ఇద్దరు సీనియర్ గైనకాలజీకి సంబంధించిన వైద్యులు అందుబాటులో మిగతా 3లో

### మెగా జాబ్‌మేళాకు అధిక సంఖ్యలో హాజరయ్యేలా

# చర్యలు తీసుకోవాలి

- జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్22, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్ లో నిర్వహించే జాబ్‌మేళాకు నిరుద్యోగ యువతీయువకులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా గ్రామ పాలనాధికారులు, పోలీసుఅధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిన నిరుద్యోగ సమస్యను తమవంతుగా మిగతా 3లో



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు: అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని, రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల పరిధిలోని ధర్మారం, కోటమర్తి, చౌళ్ల రామారం, రేపాక (డి) గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుగా కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యంలో తేమశాతం 17 కు మించకుండా ఉండాలని, ధాన్యాన్ని ఆరబెట్టి తాలు మట్టి లేకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు 2389/- రూపాయలు, బి గ్రేడ్ రకానికి క్వింటాకు 2369/- రూపాయలు సన్నధాన్యానికి అదనంగా 500/- రూపాయలు పొందాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 72 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు,ఏవో పాండురంగ చారి, ఎంపీడీవో శంకరయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, బొమ్మగాని లక్ష్మయ్య,బాలెంల సైదులు, ఇటికాల చిరంజీవి,చిత్తలూరు సోమన్న,ఏపిఎం కళావతి, సీసీలు, యాదయ్య, ప్రసాద్,మంటిపల్లి గంగయ్య,లింగమల్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



ప్రత్యేక అలంకరణలో పిల్లలమర్రి శివాలయంలోని శివలింగం

సూర్యాపేట రూరల్, అక్టోబర్22, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాలతో పాటుగా మండలంలోని పిల్లలమర్రి గ్రామంలో గల పురాతన శివాలయాల్లో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం దేవాలయాల్లో కార్తీక పూజలు చేశారు. ముందుగా దేవతామూర్తులకు పంచామతాలతో రుద్రాభిషేకం చేసి అందమైన పూలతో అలంకరించారు. దేవాలయాల్లో ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి.. : తహసిల్దార్ శ్రీనివాసరావు..

నూతనకల్..మేజర్ న్యూస్ : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తహసిల్దార్ శ్రీనివాసరావు రైతులకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి,ఎఫ్ పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు.రైతులు ఆరబెట్టిన,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో టార్బాలిన్ పట్టాలను సిద్ధంగా ఉంచుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్రెడ్డి, శైలజ,జ్యోతి,రేణుక రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ధర్మాసుపత్రికి

# రోగుల తాకిడి....!

**మొదటిపేజీ తరువాయి...** ఉన్నా కానీ సాధారణ ప్రసవాలు మెరుగ్గా జరుగుతున్నప్పటికీ అత్యవసర పరిస్థితిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం కాకపోవడంతో రిఫర్ చేయడం తప్ప వేరే మార్గం లేదు. జనరల్ మెడిసిన్ మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నారు. మునుగోడు లోనే అత్యంత వెనుకబడ్డ ప్రాంతంగా మర్రిగూడ నాంపల్లి మండలాలు ఉన్నాయి. ఫ్లోరైడ్ నుంచి బయటపడుతున్న ఈ ప్రాంత ప్రజలకి స్పెషల్ వైద్య సేవలైన ఆర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు ఉంటే ఎంతగానో ఉపయోగపడేది. ఆపరేషన్ థియేటర్ ప్రారంభించినట్లయితే పేద ప్రజలకు ఆర్థిక పెనుబారం తప్పుతుంది. అటువంటి స్పెషల్ వైద్య సేవలు ఇక్కడ లేకపోవడంతో నిరుపేదలు వెను తిరిగి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి అప్పులపాలవుతున్నారు. సంవత్సరం కాలంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఒక మూలన పడి ఉంది. ఈసీజీ, ఎక్స్రే, రక్త పరీక్షలు, మాత్రమే ప్రజలకు అందుబాటులోకి ఉన్నాయి. సంవత్సర క్రితం రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆసుపత్రిని సందర్శించి త్వరలో క్యాడర్స్ ట్రెంత్ రానున్నట్లు ఆయన తెలిపారు. నేటికీ అది నీటి మీద రాత లాగే మిగిలిపోయింది. జిల్లా కలెక్టర్ సైతం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని నెలకు రెండు సార్లు సందర్శిస్తారు. క్యాడర్ ట్రెంత్ పై పురోగతి లేకపోవడం పేద ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. సంవత్సరం క్రితం ప్రారంభించిన డయాలసిస్ కేంద్రానికి పక్క మండల చుట్టూ ఉన్న డయాలసిస్ పేషెంట్లకు ఎంతో ఉపయోగపడుతుంది. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ మెరుగైన వైద్య సేవల కోసం క్యాడర్ ట్రెంత్ నియమించినట్లయితే మర్రిగూడ, నాంపల్లి ,మాల్ ,గుర్రంపూడ్, మండలాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయా పడుతున్నారు.

### మెగా జాబ్‌మేళాకు అధిక సంఖ్యలో హాజరయ్యేలా

# చర్యలు తీసుకోవాలి




**మొదటిపేజీ తరువాయి...** కొంతవరకైనా తీర్చాలన్న ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 25న హుజూర్‌నగర్‌లో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపీడీవోలు, గ్రామ పాలనాధికారులు, గ్రామ పోలీసు అధికారులతో జాబ్‌మేళాపై నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ మెగాజాబ్‌మేళాలో 250 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. గ్రామాఈణ ప్రాంతానికి వెళ్లి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కంపెనీలు హుజూర్‌నగర్‌కు వస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున జాబ్‌మేళాకు హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలు మన గడప వద్దకే వస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగులకు స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ లు మాట్లాడారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి ఓఎస్డీ ప్రవీణ్, అదనపు కలెక్టర్ సీతారామారావు, ప్రజాప్రతినిధులు సర్వోత్తంరెడ్డి, చెవిటి వెంకన్నయాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, లక్ష్మీనారాయణరెడ్డి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో అగ్ని ప్రమాదం - సెలూన్ షాపు పూర్తిగా దగ్ధం

**భారీ ఆస్తి నష్టం బాధితునికి పరామర్శగా కాంగ్రెస్ నాయకుడు ఎం.ఏ. ఏజాజ్**





ఆలేరు, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది.వేణు కాంప్లెక్స్ పైన ఉన్న ఒక సెలూన్ షాపులో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం జరిగింది.కొద్ది నిమిషాల్లోనే మంటలు షాపును పూర్తిగా చుట్టుముట్టి దగ్ధమయ్యేలా చేశాయి.గుండ్లగూడెం గ్రామానికి చెందిన బొప్పాపురం కిష్టయ్య జీవనోపాధి కోసం ఆలేరు పట్టణంలోని వేణు కాంప్లెక్స్‌లో ఒక షట్టర్‌ను కిరాయికి తీసుకుని "సెలూన్ షాప్" నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.అయితే రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా షాప్‌లో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి.ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు మరియు పోలీసులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయినప్పటికీ అప్పటికే షాపులో ఉన్న పరికరాలు, కుర్చీలు, అద్దాలు, ఫ్యాన్లు,విద్యుత్ సామగ్రి మొత్తం దగ్ధమయ్యాయి. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.ఈ ఘటనతో కిష్టయ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లాడు.ఈ ఘటన సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ.ఏజాజ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నష్టపోయిన కుటుంబం అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని ప్రోత్సహించారు.అగ్ని ప్రమాదం జరిగిన వేణు కాంప్లెక్స్ పరిసర ప్రాంత ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## నడిగూడెంలో మెగా జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ.



నడిగూడెం, మేజర్ న్యూస్: నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ప్రధాన ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఈ నెల 25 హుజూర్ నగర్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు ప్రత్యేక చొరవతో 150 కంపెనీల సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నందున నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఎస్ఐ జి. అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి బోనస్ పొందాలి : చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్



నడిగూడెం, మేజర్ న్యూస్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరతో పాటు కింటాకు 500రూ.ల బోనస్ పొందాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ రైతులను కోరారు. బుధవారం నడిగూడెం మండలంలోని నారాయణపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంభంపాటి సరిత,ఎంపీఓ విజయకుమారి,ఏపిఎం దుర్గాప్రసాద్,సి సి శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి పృధ్వి,ఐకెపి నిర్వాకరాలు మంజుల,మాజీ సర్పంచి వీరారెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నిడమనూరు మేజర్ న్యూస్: నిడమనూరు మండల పరిధిలోగల ఉట్కూరు మరియు మారుపాక గ్రామాలలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఆయా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, తహశీల్దార్ కృష్ణయ్య , ఎంపీడీఓ రమేష్, నందికొండ మట్టారెడ్డి, మెరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివమారయ్య, నర్సింగ్ కృష్ణయ్య, విజయ్ కుమార్, జానయ్య, వెంకన్న తడితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, BANDA PADMA W/O BANDA SEETARAM REDDY, (OLD NAME) R/O H.NO: 7-105, MUNICIPALITY ROAD, NEREDUCHARLA, SURYAPET DISTRICT, PIN:508218. ,I HAVE CHANGED MY NAME TO BANDA PADMAVATHI W/O BANDA SEETARAM REDDY (NEW NAME)
I SHALL HENCEFORTH BE KNOWN AS BANDA PADMAVATHI W/O SEETARAM REDDY FOR ALL PURPOSE.

# నీటి వడపోత యంత్రం పునః ప్రారంభం

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణ పరిధి తాళ్ళసింగారంలోని దుర్గమ్మ గడ్డ కాలనీలో నీటి వడపోత యంత్రం నిరుపయోగంగా ఉన్న విషయం తెలుసుకొని స్థానిక బోటానిక్ పరిశ్రమచే మరమ్మత్తులు చేయించి తిరిగి బుధవారం పునః ప్రారంభం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు న ల్ల గణేష్ యదవ్ వార్డు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి- స్వామి తదితరులు పాల్గొన్నారు



## మాజీ వార్డు సభ్యురాలికి ఆర్థిక సహాయం అందచేత



నార్కెట్‌పల్లి,మేజర్ న్యూస్ః మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు చిరుమర్తి ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. కాగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్యగౌడ్ ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందచేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పోలే అంజయ్య, రవి, ఉపేందర్,యాదయ్య, సోమనబోయిన మధు, చిరుమర్తి రమేష్,ఠాగూర్ పాల్గొన్నారు.

## కట్ట నిర్మాణ మరమ్మత్తులను పరిశీలన తెదేపా నేతలు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలొ ఇటీవల కురిసిన బారీ వర్షాలతొ మండలంలొని పలు చెరువులు జలకలతొ నిండి నీటి ఎద్దడి లేకుండా భగవంతుడు ప్రజల కొరిక తీర్చాడని బుధవారం కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు తెదేపా నాయకులు నిర్వహించారు. బుధవారం తెదేపా నాయకులు కట్ట నిర్మాణ మరమ్మత్తులను జరుగుతున్న తీరును పరిశీలించారు. కట్టకు గ్రనైట్ రాళ్ళతొ సిమెంట్ కట్టను పటిష్టత చేయాలని డిమాండ్ చేశారు. వాహనదారులకు అంతరాయం క లుగుతున్నందున బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాని కొరారు. కార్యక్రమంలొ పార్టీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్, మారగొని అశోక్, పట్టణ అధ్యక్షుడు సుంకరి జంగయ్య, ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, గోవిందా చారి, గుర్రం నర్సింహ, కృష్ణతేజ, అశోక్ ,సంజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కొసం పొరాడిన మహనీయుడు కొమురం భీమ్

**బివిపి కొమురం భీమ్ శాఖ సంస్కార్ కన్వినర్ చినుకని యువరాజు**



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః అడవి బిడ్డల హక్కుల కొసం పొరాటం చేసిన మహనీయుడు కొమురం భీమ్ అని భారత్ వికాస్ పరిషత్ కొమురం భీమ్ శాఖ సంస్కార్ క న్వినర్ చినుకని యువరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలొని స్థానిక బస్టాండ్ ఆవరణంలొ కొమురంభీమ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ.. జల్ జంగల్ జమిన్ అంటూ నినదించి ఆదివాసిల జీవితాలల్లొ వెలుగులు నింపేందుకు ప్రాణత్యాగం చేసిన మహొన్నత వ్యక్తి అని కొనియాడారు. నేటి తరానికి ఆయన సూర్తి అని తెలిపారు. కార్యక్రమంలొ బివిపి శాఖ అధ్యక్షుడు చీకూరి వెంకటేశం, రాచమళ్ళ వెంకన్న , సిలివేరు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్ః మహాత్మాగాంధీ యూనివర్సిటి ప్రధాన గేటు వద్ద పీజీ అడ్మిషన్‌ల కోసం వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం బిఆర్ఎస్వీ విభాగం విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పీజీ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, సందేహాల నివృత్తి చేయడం, అవసరమైన సమాచారం అందించడం వంటి సేవలు హెల్ప్‌డెస్క్ ద్వారా నిరంతరం అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుండి యూనివర్సిటి లో అడుగు పెట్టిన విద్యార్థుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం విద్యార్థి నాయకుడిగా గర్వకారణమని తెలిపారు. విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం కాదు సమాజం మార్పు వైపు నడిపే శక్తి అని పేర్కొన్నారు.విద్యార్థి లోకంలో బలమైన ఐక్యత వాతవరణాన్ని నిర్మించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంబీ యూనివర్సిటి బిఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు కోటేశ్వర్,మహేష్,సంపత్,విజయ్,చరణ్ పాల్గొన్నారు.

## నాగన్నగౌడ్‌ను పరామర్శించిన ఐఎన్‌టియూసి నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లోని నాగోల్ సుప్రజ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగ న్నగౌడ్‌ను ఐఎన్‌టియూసి నాయకులు బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లు నాగన్నగౌడ్‌కు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. నాగన్నగౌడ్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నాయకులు చింతకాయల రాము, బద్దం నాగేందర్, సలికంటి జానయ్య, భూపతి శ్రీను, పాలకూరి లాలు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా పట్టణ అధ్యక్షుడు జంగయ్య జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలొని తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ 49వ జన్మదిన వేడుకలు స్థానిక తెదేపా కార్యలయంలొ ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ తెదేపా నాయకులు కలిసి ఆయనకు శాలువ కప్పి కేక్ కోయించారు. కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో తెదేపా మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణతేజ, సిలివేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో స్థానికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి



హుజూర్‌నగ ర్‌టౌన్,మేజర్‌న్యూస్ః ఈ నెల 25వ తేదీన పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాలో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్‌గౌడ్ కోరారు.బుధవారం పట్టణ బిజెపి కార్యకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఎన్నో రకాల పరిశ్రమలు ఉన్నప్పటికి కూడా ఈ ప్రాంతంలో నిరుద్యోగిత చాలా పెరిగిపోయిందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండా గోపి, విజయ్, బలవంత్‌సింగ్, గుండా నాగరాజు, ఉపేందర్,సాయి పాల్గొన్నారు.

## శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శివమాలల ధారణ



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీసంతాన కామేశ్వరీ సమేత శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, సుఖేస్‌ల సమక్షంలో గురుస్వామి గొట్టె కిరణ్ ఆధ్వర్యంలో శివమాలల ధారణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఆలయ ప్రాంగణం ఓం నమఃశివాయ అనే నామస్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు, శివమాలలు ధరించిన స్వాములు యల్లావుల రాము, గొట్టె నాగరాజు,జక్కుల సైదులు, వినోద్, బ్రహ్మ, అశ్విన్,గోపి,రాజు,శ్రీను, నరసింహారావు, నాగరాజు,ప్రవీణ్, శివ,లచిరామ్, వెంకట్, మల్లయ్య, శివ, మహేష్ పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః పంట చేతికి వచ్చే సమయంలో ప్రస్తుతం కురుస్తున్న ఆకాల వర్షాల వలన వరిపొలాలు పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్‌కు కవితకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మ్లాట్లాడుతూ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య,రైతు సంఘం నాయకులు కట్టా నరసింహారావు, కృష్ణ, యడ్ల అంజిరెడ్డి, ప్రధాని సైదులు పాల్గొన్నారు.

## సాఫ్ట బేస్ బాల్ పోటీలకు ఎంపికైన త్రినిటీ విద్యార్థులు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటి పాఠశాలకు చెందిన విద్యార్థులు పి నిశాంత్, కె మనోజ్ కుమార్, కే వైష్ణవి, జీ అక్షర లు ఈ నెల 19న జగిత్యాల జిల్లా కోరుట్లలో జిరిగిన తెలంగాణ రాష్ట్ర నాలుగవ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ విభాగం పోటీలో పాల్గోని ఉత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ కేవీబి కృష్ణారావు, డైరక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. మంగళవారం పాఠశాలలో విధ్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకబృందం తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెట్టు శ్రీనివాస్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పలు గ్రామాలలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారుల మాటలు నమ్మి మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.అనంతరం గోలి పింగల్ రెడ్డి జన్మదినం సందర్భంగా రైతులతో కలిసి మెట్టు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణతో పాటు డైరెక్టర్లు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించాం : రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు




సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్22, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 70 నుంచి 75 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గ్రామీణ యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటుందన్నారు. ఉన్నత చదువులు చదివినప్పటికి ఉద్యోగాలు రాక యువత ఇబ్బందులు పడుతున్నారని ఇది అందరికీ ఆవేదన కలిగించే విషయమన్నారు. ఇటీవల గ్రూపు1,2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడమే కాకుండా లైసెన్స్డ సర్వేయర్లకు కూడా నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రైవేటు రంగంలో కూడా ఎక్కువ ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో దేశ , విదేశాల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ప్రత్యేకించి సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సృంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఈనెల 25న జామ్‌మెళాను నిర్వహిస్తున్నామన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఇట్టి జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు 12,500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకోగా, ఆన్‌లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోని వారు కూడా జాబ్‌మేళాకు రావచ్చని తెలిపారు. అభ్యర్థులు ఐదు కాపీల బయోడేటాతో జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సర్వోత్తంరెడ్డి, చెవిటి వెంకన్నయాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ వనములో ఘనంగా దమ్మ దీపోత్సవం వేడుకలు





నాగార్జునసాగర్ (మేజర్ న్యూస్) అంతర్జాతీయ పర్యాటక కేంద్రం అయిన నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో దమ్మ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దమ్మ దీపోత్సవం సందర్భంగా బుద్ధ వనములోని ప్రధాన ద్వారం అశోక ధర్మ చక్రం నుండి దీప జ్యోతుల కాంతులతో బుద్ధం శరణం గచ్చామి...దమ్మం శరణం గచ్చామి... సంఘం శరణం గచ్చామి... అంటూ స్మరణాలతో దీపోత్సవ ర్యాలీని మహా స్తూపం చుట్టూ పరిక్రమ చేసిన అనంతరం ధ్యాన మందిరంలోని బుద్ధుని వద్ద దీపకాంతులను ఉంచి బుద్ధ జ్యోతులను వెలిగించారు. ఈ సందర్భంగా మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సిద్ధారుడు జ్ఞాన సిద్ధుడై మొదటిసారి కపిల వస్తు నగరానికి వస్తున్న సందర్భంలో కపిలవస్తు పురజనులందరూ జ్ఞాన దీపాలతో బుద్ధునికి ఘనంగా స్వాగతం పలికిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన దమ్మ దీపోత్సవాన్ని వేడుకగా నిర్వహించుకుంటారు అని తెలిపారు. అంతేకాకుండా మనల్ని వదిలి వెళ్లిపోయిన మన పూర్వీకులకు ఇదే రోజున వారిని గుర్తు చేసుకుంటూ దీపాలతో ఘనంగా నివాళులు అర్పించే రోజు ఇదేనని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫౌండర్ మరియు చైర్మన్ రత్నదీప్ కాంబ్లే మాట్లాడుతూ దమ్మ దీపోత్సవం బౌద్ధాభిమానులు తోపాటు ప్రజలందరిలో జ్ఞాన జ్యోతులతో పాటు సంతోషాన్ని అందించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం కంటే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్ రావు, బుద్ధవనం డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ నజీష్ , సాగర్ డ్యాం భద్రత అధికారి శ్రీనివాసరావు తోపాటు టూరిజం శాఖ అధికారులు, టూరిజం కార్పోరేషన్ అధికారులు, స్థానికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నృత్యంతో అదరగొడుతున్న స్పందన



మర్రిగూడ, మేజర్ న్యూస్:
మర్రిగూడ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ కు చెందిన విద్యార్థిని గడ్డం స్పందన భరతనాట్యంలో అదరహో అనిపిస్తున్నది. బాల్య దశ నుండి చదువుతోపాటు నృత్యం పై మక్కువతో ఆ అమ్మాయి సినిమాలో వీడియోలు చూస్తూ స్వతహాగా ఏకలవ్యుడి లాగా నృత్యం నేర్చుకొని ఔరా అనిపిస్తుంది. రెండు రోజుల క్రితం మర్రిగూడ కస్తూర్బా పాఠశాలలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఆ కార్యక్రమానికి స్పందన నాట్యంతో తిరంగేట్రం చేసిందని చెప్పొచ్చు. చదువుతోపాటు ఎక్స్ట్రా కరికులం ఆక్టివిటీస్ లో స్పందన ముందు ఉందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొనడం విశేషం. ప్రోగ్రాం భరతనాట్యం క్లాసికల్ నృత్యం అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆమె చేసిన కళా ప్రతిభకు శుభాకాంక్షలు తెలిపి బాగా చదువుకోవాలని ఆ అమ్మాయిని ఆశీర్వదించారు. వేలమందిలో ఆ విద్యార్థి నాట్యం ప్రదర్శించిన తీరు అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. ఒక్క భరతనాట్యంలో కాదు ఫోక్ సాంగ్ లో సైతం తన నృత్యానికి సాధన పెడుతూ ప్రదర్శనలు ఇస్తుంది. ప్రముఖ ఫోక్ సాంగ్ డాన్సర్ జాను కు ఏమాత్రం తీసుకొని విధంగా డాన్స్ లో తన ప్రతాపం చూపిస్తుంది ఈ చిచ్చరపిడుగు. మాల్ మండలం చింతపల్లి మండలం గోడికొండ గ్రామానికి చెందిన గడ్డం సోమయ్య రాజేశ్వరి దంపతుల కుమార్తె. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందున్న స్పందన భవిష్యత్తు బాగుండాలని మనం కూడా ఆల్ ది బెస్ట్ చెబుదాం.

## ఘనంగా జనహృదయ నేత గోళి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో రక్తదానం





బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండలకేంద్రంలోని వారి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పింగల్ రెడ్డి చేత కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా పింగల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో పింగల్ అన్న సేవాదల్ సభ్యులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజన్నకి మంత్రి పదవితో మునుగోడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది:కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు,మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజ కవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందనీ కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు ఆకాంక్షించారు. బుదవారం మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా సైదులు దంపతులు ముత్యాలమ్మ అమ్మవారికి బోనం చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాబోయే మంత్రి విస్తరణలో పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

## విశాఖపట్నంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామికి ఘన సన్మానం



మునుగోడు,మేజర్ న్యూస్: విశాఖపట్నం అనకాపల్లి జిల్లా వైసీపీ యువజన అధ్యక్షులు సింగంపల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, అధ్యక్షులు ఈర్ల లింగస్వామి యాదవ్ కి బుదవారం బీసీ నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతికి లింగస్వామి యాదవ్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. బీసీల హక్కుల సాధనలో ఆయన నిరంతరం శ్రమిస్తున్న తీరు యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అనంతరం లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే బలంగా ఎదగగలదని, అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నరేష్, నారాయణరావు,కుమారు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించాలి



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల పరిధిలోని మల్‌రెడ్డిపల్లి గ్రామానికి ఆర్టిసి బస్సు నడిపించాలని (పి.డి.ఎస్‌యు) జిల్లా అధ్యక్షుడుఎస్.సాయికుమార్ అన్నారు. మండలంలోని మల్రెడ్డిపల్లి,లోకుర్తి గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడిపించాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిఎంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం రోజులుగా బస్సుబ ంద్ చేయడంతో దామరగిద్ద, నారాయణపేట కు చదువుకోడానికి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉన్నది. రోజు కాలినడకన నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకటి రెండు క్లాసులు అయిపోయిన తర్వాత కాలేజీలకు స్కూళ్లకు చేరుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఈ విషయాన్ని డిఎంకు వివరించగా రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెట్ల వల్ల బస్సులు డ్యామేజ్ అవుతున్న పరిస్థితి ఉన్నది. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తే సమస్య పరిష్కారం అయితదని, యధావిధిగా బస్సులను నడిపిస్తామని డిఎం విద్యార్థి సంఘ నాయకులకు, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో (పి.డి.ఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్, నాయకులు నరేష్ కార్తీక్, శ్రీశాంత్, శిరీష, అనిత, అపర్ణ, నవిత తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి



**గోపాలపేట సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైద్యాధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు బుధవారం మండల పరిధిలోని తాడిపత్రి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసుకొని పశువులు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంతేకాక పాడి సంపదను పెంచుకోవాలని సూచించారు ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ చర్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని పాడి సంపదను పెంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం ఈ సందర్భంగా 185 తెల్ల పశువులకు 345 నల్ల పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్ శ్రీనివాసులు పాడి రైతులు ఉన్నారు

# ఈద్గా, సమాధుల కంపౌండ్ వాల్ స్థలానికి డెవలప్ కొరకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేత



**అలంపూర్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ లో ఉన్న మైనారిటీ సోదరులు అందరు వడ్డేపల్లి రోడ్ కి ఉన్న ఈద్గా మరియు సమాధుల కంపౌండ్ వాల్ స్థలానికి డెవలప్ కొరకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇంచార్జి ఎస్ఏ సంపత్ కుమార్‌కి అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చారు. ఇటీ కార్యక్రమంలో ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ వడ్డేపల్లి దేవేంద్ర, జిల్ మహిళా అధ్యక్షురాలు నాగాశిరోమణి, ఆలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ నవాజ్ వడ్డేపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్రెసిడెంట్ చిన్ని బాబు, మైనారిటీ నాయకులు రఫీ, కాలింముల్లా, అబ్దుల్ రజాక్, నజీర్, చాంద్ బాషా, రోలర్ మౌల, మున్నా, భాష, ఇర్షాద్, మైనార్టీ మత పెద్దలు, మైనార్టీ నాయకులు, మైనార్టీ యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలి

- కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
- 10 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి
- మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని చనిపోతే మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామాలలో గ్రామాలను వరసిద్యాన్ని శుభ్రం చేస్తూ ప్రాణాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న పట్టించుకునే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో లేదని వారి సమస్య పరిష్కారానికై సమస్యల పై సమరశీల పోరాటాలు ఏకైక మార్గమని మహాసభలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ భవనంలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మూడవ మహాసభలు జిల్లా అధ్యక్షులు భక్తుల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్ణాటక కేరళ చండీగఢ్ రాష్ట్రాలలో గ్రామపంచాయతీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ అమలు చేస్తున్నారని, పక్కనున్న ఆంధ్రప్రదేశ్లో 18 వేల జీతం గ్రామపంచాయతీ కార్మికులకు ఇస్తున్నారని, తెలంగాణలో ఉండే గ్రామపంచాయతీ కార్మికులు ఎందుకు ఇవ్వరని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల్లో ఉన్న కార్మికుల వేతనాల కోసం ఈ రాష్ట్రంలో అమలుకై ప్రజా పోరాటాలే మార్గమని అన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఈరోజు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, చనిపోయిన ఉద్యోగులకు ఒక తీరు కార్మికులకు ఒక తీరు ఇవ్వడం ఏంటిదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మట్టి ఖర్చులకు ఈ ప్రభుత్వం 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గత 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను వచ్చే ప్రజాప్రతినిధులు సొంత పనులు చేయకపోతే ఇంటి పనులు చేయకపోతే వారిని తొలగించి వేరే వాళ్ళని పెట్టుకోవాలని నిబంధన ఎక్కడిదని ఐదేళ్లు పాలించే వారికే అన్ని హక్కులు ఉంటే జీవితాంతం శ్రమించి వారి శ్రమను ధారబోస్తున్న కార్మికునికి హక్కు ఉండదా అని ప్రశ్నించారు. వారి హక్కుల కోసం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవడొచ్చిన గ్రామపంచాయతీ కార్మికుని తీయకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకప్పుడు వేతనమే లేని కార్మికులను పోరాటాల ద్వారా 9500 వేతనాలు సాధించుకున్నామని ఇది సిఐటియు ఘనత అని కొనియాడారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఈ మహాసభలో తీసుకున్న నిర్ణయాలను కర్తవ్యాలను రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేసి సాధించుకుంటామని వారు అన్నారు. ఈ మహాసభలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భక్తుల వెంకటేశు మల్లేష్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, నాగరాజు, సైదులు, సిఐటి పట్టణ కార్యదర్శి బి. రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి, లింగస్వామి, వెంకటేశు, రాము, పరశురాములు మండల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో 24న ఇందిరా పార్కు మహాధర్నాను విజయవంతం చేద్దాం

**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జస్టిస్ ఈశ్వరయ్య, టి.చిరంజీవిలు, డా.విశారదన్ మహారాజ్ నాయకత్వంలో వనపర్తి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ జిల్లా కన్వీనర్ చిలుక బాలరాజు సాగర్ అధ్యక్షతన నేడు ఆ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల భారత దేశంలో మెజార్టీలైన బీసీల అన్ని రంగంలోనూ అణిచివేత గురవుతున్నారు ముఖ్యంగా రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారిజనాభానిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు.ముఖ్యంగా రాజకీయంగా చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు లేవు అందువలన చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే, తెలంగాణ రాష్ట్రంలో 130 కులాల బీసీ సమాహం 1993 నుండి కేంద్రంలో రిజర్వేషన్లు అమలు అవ్వగా రాష్ట్రంలో మాత్రం 1972 ఉంటే అమలు కావడం లక్షలాదిమంది అవకాశాలు కోల్పోయారు, మా వాటా, అధికారం మాకు కావాలని నినాదంతో మేలుకొని న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది, సామాజిక తెలంగాణ మా ధ్యేయంగా ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అని గుర్తు చేస్తూ ఆ యొక్క ధర్నాను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ



యావత్ బిసి సమాజానికి స్పష్టమైన శత్రువువెవరో మిత్రుడు ఎవరు తెలియజేసి వారు సంవత్సరాల కొద్దిగా కోల్పోతున్న భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం కోసం సమస్త రంగాల్లో సమాన హక్కులు రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ వ్యాపార రంగాల్లో బీసీ సమాజానికి 42% రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కల్పించాలని లేనియెడల బీసీ సమాజాన్ని చైతన్యం చేసి ఈ ప్రభుత్వాలపై యుద్ధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో కన్వీనర్ రామన్ గౌడ్, నాయకులు బంకల ఎల్లయ్య, డేవిడ్ రాజ్, దయానంద్ ముదిరాజ్, అశోక్, దస్తగిరి వాల్మీకి, మహమ్మద్ భాష, కావలి కురుమన్న, గంధం రవి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని రాక్ వుడ్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి:విజయ్ పుట్టపాగ

**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లా కేంద్రంలో %జదీూజు% నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రాక్ వుడ్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (%ూుఖీ%) రాష్ట్ర నాయకులు విజయ్ పుట్టపాగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం %ూుఖీ, ణఖీ×, ూ×ణౌూ% జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖాధికారి అబ్దుల్ ఘనీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న రాక్ వుడ్ స్కూల్ ఈ %జదీూజు% నిబంధనలు పాటించకుండా, ఇష్టా రీతిగా వ్యవహరిస్తూ, అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని %ణజుూ% దృష్టికి తెచ్చారు. ఆ పాఠశాలకు ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న వారికి కనీస అర్హతలు లేవని, అలాంటి వారిని ప్రిన్సిపాల్ గా ఎలా కొనసాగిస్తారని, ఆ పాఠశాలలో చాలా మంది అర్హతలు లేనివారిని టీచర్లుగా కొనసాగిస్తూ %జదీూజు% ప్రమాణలానే తుంగలో తొక్కారని అన్నారు. పాఠశాలలో టీచర్స్ కు చాలీ చాలని జీతాలిస్తూ వారితో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యంతో కలిసి ఫీజు నిర్ణయ కమిటీ వేయాలనే నిబంధనను గాలికి వదిలేసి, వారి ఇష్టనుసారంగా ఫీజులను నిర్ణయించి, తల్లిదండ్రుల నుంచి



ముక్కు పిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు ఫీజులు కట్టడంలో కాస్త ఆలస్యమైతే పిల్లలను తరగతి గది బయట నిలబెట్టి అవమానిస్తున్నారని అన్నారు. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ, %జదీూజు% ప్రమాణలను మాత్రం గాలికి వదిలేసారని, తక్షణమే %ణజుూ% ఆ పాఠశాలను తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన %ణజుూ% ఆ పాఠశాలను సందర్శించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో %ణఖీ×% జిల్లా కార్యదర్శి %+%. మహేష్, %ూ×ణౌూ% జిల్లా అధ్యక్షురాలు %+%. సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

## పర్రెపాటి వెంకటయ్య మరణం తీరని లోటు :తెలంగాణ రాష్ట్ర పోలీసు కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ డా. వర్రె వెంకటేశ్వర్లు



మోత్కూర్,మేజర్ న్యూస్: మోత్కూర్ మండలం సదర్శాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, డీలర్ పర్రెపాటి వెంకటయ్య మరణం తీరని లోటని తెలంగాణ రాష్ట్ర పోలీసు కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ డా వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మృతుని తల్లి రామచంద్రమ్మ, భార్య వినోద, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య భౌతిక ఖాయం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటయ్య విద్యార్థి నాయకునిగా నీతి, నిజాయితీతో చురుకుగా పని చేశారని, గ్రామ అభివృద్ధి కి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు.

# యాదగిరిగుట్టలో కార్తీక మాసం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ప్రారంభం



యాదగిరిగుట్ట మేజర్ న్యూస్. కార్తికమాసం హరిహర ఆరాధనలకు విశిష్టకాలం జీవకోటికి సత్య సందేశాన్ని ఇచ్చే మాసం. ఆధ్యాత్మిక పరిమళాలు సంతరించుకున్న మాసం బుధవారం నుంచి ప్రారంభం. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా ఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట ఆలయం కార్తిక ఆరాధన లకు సిద్ధమైంది. ప్రధాన, అనుబంధ ఆలయాల్లో నిత్యారాధనలతో పాటు ప్రత్యేకంగా దీపారాధన, తులసి పూజ, కార్తిక పౌర్ణమి రోజున ఆకాశ దీపో త్సవం, అన్నకూటమి వేడుకలు నిర్వహిస్తారు. భక్తులు శ్రీసత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించేందుకు ఆసక్తి చూపు తారు. కార్తికంలో ప్రతి రోజు విశేషమైనదే. క్షేత్రంలో శని, ఆది, సోమవారాల్లో రద్దీ పెరుగుతుంది. దైవా రాధనలో జాప్యం కాకుండా, భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సేవలు అందించేందుకు దేవస్థానం ఇన్చార్జి ఈవో జి.రవి నేతృత్వంలో ఏర్పాట్లు సిద్ధమయ్యాయి.

ఈ మాసంలో నిత్యం ఆరు దఫాలుగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు వ్రతాలు కొనసా గించేందుకు రెండు హాళ్లను సిద్ధం చేశారు. ఒక్కో హాల్లో ఒకేసారి 250 జంటలు వ్రతం నిర్వహించవచ్చు.

ప్రత్యేక బారికేడ్లు, ప్రత్యేక సిబ్బంది ద్వారా వ్రతపూజా సామగ్రి అందజేత, వ్రత కథ విని ఆధ్యాత్మిక ఆహ్లాదం పొందేలా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నట్లు ఇన్చార్జి ఈవో తెలిపారు. ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచేం దుకు చర్యలు చేపడతామన్నారు. సౌకర్యాలు..కార్తిక మాసం సందర్భంగా దైవారాధనలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా నిరంతర సేవలు అందించేందుకు దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొండకింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మొక్కు తీర్చుకున్న భక్తులకు మండపం నుంచే కొండపైకి ఆలయం వరకు నేరుగా బస్సు సౌకర్యం ఉంటుంది. ప్రసాద విక్రయాల కౌంటర్, మండపం వద్ద వాహనాల పార్కింగ్కు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి : సీపీఎం

నిడమనూరు మేజర్ న్యూస్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని నిడమనూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసుకున్న ధాన్యం అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న రైతులను మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి పరామర్శించారు. మండలంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభం అయ్యాయని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు. పంటలు కోసి ధాన్యాన్ని కళ్ళంల్లో ఆరబెట్టుకుంటున్న క్రమంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల నుండి వడ్ల వ్యాపారులు తేమ పేరుతో తక్కువ రేటుకు దోచుకుంటున్నారని, ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడంతో వర్షాలకు భయపడుతున్న రైతులు గత్యంతరం లేక తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని, పెట్టిన పెట్టుబడులు ఏళ్లక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని



వారన్నారు. వెంటనే ఐకెపి సెంటర్లు ప్రారంభించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, వెంపటి మహేష్, కోదండ చరణ్ రాజ్, కోమండ్ల ఆంజనేయులు,శ్యామల రాజేష్, వింజమూరు పుల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రంను సందర్శించిన జిల్లా అధికారి



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రంను జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా గేట్ రిజిస్టర్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆటోమేటిక్ పాడి క్లీనర్ ద్వారా జరుగుతున్న ధాన్యం శుభ్రపరిచే ప్రక్రియను గమనించారు.వరి తేమ శాతం, నాణ్యత అంశాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యంను మాత్రమే కొనుగోలు చేయాలని సీఈఓ వరలక్ష్మికి ఆదేశాలు ఇచ్చారు. రైతులు ధాన్యం లో తేమ శాతం తగ్గే విధంగా సంరక్షించుకోవాలని, నాణ్యమైన ధాన్యం మార్కెట్కు వచ్చేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులు ఇబ్బంది పడకుండా సమయానికి కొనుగోలు పూర్తి చేయాలని సీఈఓ కు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, నాణ్యత పరిశీలన అధికారి గోపీనాథ్, ఏఈఓ సింహ ప్రసాద్, కేంద్రం ఇన్ ఛార్జ్ సంధ్య, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీ అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

**-దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





చింతపల్లి మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ శ్రీ అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం చింతపల్లి మండలం దేన్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గాసిరాం తండాలో శ్రీ అభయాంజనేయ స్వామి 6వ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమావత్ .కొండల్, మత్య నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ హరి నాయక్, జబ్బార్, సుందర్, గౌరాజ్,తరుణ్,పుల్ సింగ్,వినోద్ ,పంతు తదితరులు ఉన్నారు.

## కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషిచేయాలి



మోత్కూర్,మేజర్ న్యూస్: ఆదివాసీలపై నిజం నవాబు సాగించిన దోపిడీ,దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద కొమరం భీమ్ 124 వ, జయంతి ని పురస్కరించుకొని బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొమరం భీమ్ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవర్చుకొని నిరుపేద ఆదివాసీలకోసం నాటి నిజం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలను గుర్తు చేశారు. బహుజనుల కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మాజీ ఎంపిటిసి లెంకల వేణు, బీసీ సంఘం మండల నాయకులు వడకాల దయాకర్, సంగిశెట్టి రూబెన్, ఎర్రవెల్లి నాగేశ్వర్,బోడ కాంతయ్య, ఎర్రవెల్లి కిరణ్ ,ఎం.డి సాధిక్ పాషా,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలకు ఎంపిక



మోత్కూర్,మేజర్ న్యూస్:మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూడో పోటీలలో పాల్గొన్న పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు జూడో కోచ్ అన్నెపు వెంకట్ బుధవారం తెలిపారు.

అండర్ 14 విభాగంలో 44 కేజీలలో కె నిధి,50 కేజీ విభాగంలో ఎ సాయి సృజిత్ చంద్ర ప్రథమ స్థానం సాధించినట్లు, అండర్ 17 విభాగంలో 36 కేజీ లో ఎం విమల శ్రీ, 52 కేజీల విభాగంలో ఎన్ సాక్షి ప్రథమ స్థానం సాధించినట్లు, 45 కేజీల విభాగంలో ఎస్.కె పరహాన్, 50 కేజీ విభాగంలో పి అర్జున్, 55 కేజీ విభాగంలో అవినాష్,40 కేజీలో ఎ రాకేష్ ద్వితీయ స్థానం సాధించారని జూడో కోచ్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థులను మోత్కూరు సిఐ కె వెంకటేశ్వర్లు,ఎంఈఓ గోపాల్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ దశరథ రెడ్డి, జూడో గ్రౌండ్ మాస్టర్ పి బాలరాజు, బి రవీందర్ రెడ్డి, ఎ అవిలిమల్లు,బి పిచ్చయ, పల్లెర్ల వెంకన్న,కనుకురాజు, పుల్కరం నిఖిల్, ఊర మత్స్యగిరి తదితరులు అభినందించారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..




నూతనకల్..మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత లు అన్నారు. ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాన్ని పొంది తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు.సుమారు 150 కంపెనీలు ఈ జాబు మేళాలో పాల్గొనడం జరుగుతుందని, దాదాపుగా 2000 నుంచి 5000 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.25న ఉదయం 9 గంటల వరకు జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగాలను పొందాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికళ,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపేట : ఎమ్మెల్యే మందుల సామేల్..





నూతనకల్..మేజర్ న్యూస్ : ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఒక్కో భవనానికి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో నివసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేసి వైద్య సదుపాయాలను అధినాతన పద్ధతులలో అందించి ప్రజా ఆరోగ్య శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, తొనుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,నాయకులు కట్ట మల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి,దరిపెల్లి వీరన్న,పన్నాల మల్లారెడ్డి, ఉప్పుల పాపయ్య,కాటేపల్లి దేవకుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, నకిరేకంటి మధు,శ్రీకాంత్,మహేష్, ఇరుగు కిరణ్ కుమార్,కనకటి పళ్ళ వెంకన్న,అనంతుల శ్రీను, బంటు క్రాంతి కుమార్,అనంతుల నాగలింగం,కొరివి గంగయ్య, సాబాది వాసు,అశోక్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,పి ఆర్ డి ఈ లింగా నాయక్, ఏఈ కళ్యాణ్, సిహెచ్ఓ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగించాలి : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్22, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించి ప్రభుత్వ వైద్యం పై నమ్మకం కలిగించాలని రాష్ట నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియామకం అయిన వైద్యాధికారులు డాక్టర్ నిమ్మల అమూల్య, సాయికష్ణ, ప్రతిమ, ప్రణీత్‌నాయక్‌లకు నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు.. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు హత్య..

- వద్ద మహిళకు మద్యం తాపించి ఊపిరాడకుండా చేసి హత్యచేసిన నింధితులు
- పోస్టుమార్టం చేసే సమయంలో మహిళ మతదేహంపై గాయాలు గుర్తించిన ఎస్ఐ
- వెలుగులోకి హత్య ఘటన
- నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన హుజూర్‌నగర్‌పోలీసులు
- నింధితుల నుంచి రూ.3.60 లక్షలు, రెండు సెల్‌ఫోన్స్, బంగారం ముద్ద స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ





సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్22, మేజర్‌న్యూస్ : అవసరానికి డబ్బులు అప్పుగా ఇచ్చి.. తిరిగి మిత్తితో పాటుగా అసలు అడిగిన నేరానికి ఓ మహిళకు హత్యచేసి.. ఇంట్లోని బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన ఈనెల 14న హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో చోటుచేసుకుంది. ఈ మేరకు హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వద్ధ మహిళ అనుమానాస్పదస్థితిలో మతి చెందినట్లుగా కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయని జిల్లా ఎస్పీ నరసింహ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హుజూర్‌నగర్‌పట్టణానికి చెందిన చెన్న అనసూర్యమ్మ(60). ఈమె ఇంట్లో ఒంటరిగా నివసిస్తూ ఉంటుంది. ఆమె దగ్గర ఉన్న కొంత మొత్తం నగదును పరిచయం ఉన్న లింగం సతీష్‌కు అప్పుగా ఇచ్చింది. సతీష్ తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లిస్తూ వస్తున్నాడు. ఇటీవల మొత్తం నగదు చెల్లించాలని అనసూర్యమ్మ కోరగా.. సతీష్ డబ్బులు చెల్లించలేకపోవడంతో.. ఎలాగైనా అనసూర్యమ్మను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడువుగా హుజూర్‌నగర్ పట్టానికి చెందిన లింగం మౌనికతో పాటుగా మైనర్‌బాలుడు మేనల్లుడితో కలిసి హత్యకు పతకం వేశారు. ఈనెల 14న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనసూర్యమ్మకు మద్యం తాపించి ఆమెను హత్యచేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే మతదేహానికి పోస్టుమార్టం చేసే సమయంలో ఆమె మతదేహంపై గాయాలు ఉండడంతో అనుమానం వచ్చిన ఎస్ఐ హత్యకు భావించి దర్యాప్తు సాగించారు. దర్యాప్తులో లింగం సతీష్, లింగం మౌనిక తో పాటుగా సతీష్ మేనల్లుడు మైనర్ బాలుడు కలిసి అనసూర్యమ్మను హత్యచేసినట్లుగా నిర్ధారించామన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో వద్ధ మహిళ హత్యచేసిని నింధితులను అదుపులోకి తీసుకురి రిమాండ్‌కు తరలించామన్నారు. నింధితుల నుంచి బంగారు ముద్ద, రూ. 3.60 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకునామన్నారు. సమావేశంలో సీఐ చరమందరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు అక్టోబర్ 22 (సూర్య మేజర్ న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్‌పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు కోటి రూపాయలతో ప్రాథమిక పాఠశాల భవన నిర్మానానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్కార్ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి తుంగతుర్తి నియోజకవర్గాన్ని రెండు వేల కోట్లతో అభివృద్ధి చేశారని అన్నారు. గత పాలకులు నియోజకవర్గంలో ఉన్న ఇసుకను దోచుకోవడం తప్ప ఏమాత్రం తుంగతుర్తిని అభివృద్ధి చేయలేదన్నారు. అన్ని వర్గాల కోసం సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మంగులాల్, ఎంఈఓ సబిత, ఎంపీడీవో శంకరయ్య, తహసిల్దారు శేషగిరిరావు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, బొమ్మగాని లక్ష్మయ్య,బాలెంల విద్యాసాగర్, ఇటికాల చిరంజీవి,బాలెంల సైదులు, కన్నెబోయిన లింగరాజు, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ దొంగ నోట్ల కిషోర్

**- సీఎం,మంత్రులు, ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం**

**- భాష మార్చుకోకుంటే నియోజకవర్గంలో తిరుగనీయం**



తిరుమలగిరి మేజర్ న్యూస్ :- హైదరాబాద్ లోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మంత్రి కొండ సురేఖ లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఖబర్దార్ గాధర్ కిషోర్ అంటూ తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ చారి, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు నిన్ను 50 వేల పైచిలుకు మెజార్టీతో ఓడ కుట్టిన కూడా బుద్ధి రాలేదని,మా కాంగ్రెస్ పార్టీ సీఎం, మంత్రుల, ఎంపీల పై మాట్లాడిన తీరు,భాష మార్చుకోవాలని లేకుంటే తుంగతుర్తి నియోజకవర్గం లో అడుగు కూడా పెట్టనీయమని హెచ్చరించారు. మాజీ సీఎం కెసిఆర్ బిడ్డ కవిత ప్రెస్ మీట్ పెట్టి మీ నాయకులు హరీష్ రావు పెద్ద అవినీతిపరుడు అని చెప్పినప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావు అని గుర్తు చేశారు.కాలేశ్వరంలో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్ బిడ్డ మాట్లాడినప్పుడు నువ్వు ఎక్కడ పడుకున్నావ్ గాదరి కిషోర్ అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో నిన్ను దొంగ నోట్ల కిషోర్, భూకబ్జాల కిషోర్, నయీమ్ గ్యాంగ్ కిషోర్, హంతకుడు కిషోర్, ఇసుక మాఫియా కిషోర్ అని అంటారని, నీకు లేని ముద్రలు లేవని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో నియోజకవర్గంలో నువ్వు చేసిన అవినీతి పట్ల ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, అబ్బాస్, వంశీ, పానుగంటి నరసింహారెడ్డి, యాదగిరి, లింగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.